## అడల్ట్స్ ఓన్లీ కథ

చెప్పటం కుదరదుగానీ ఆ తతంగం అంటే వయసులో ఁన్న ఆడపిల్లలకి ఎంత జంకూ- భఁయం ఁనీ! తొలి ఁమా పుఁనే అతన్ని ఁఆక ర్షించాను అని తెలుసుకుఁక నా చిన్ని ఁదయంలో ఁరిగిన ప్రకంపనలు ఎన్ననీ.. ఆ ఁక్షణం నుంచీ ఆ హృదయానందఁలో హృదయంలోనే రచించిన కావ్యాలు ఎంతని చెప్పను.. ఁక్క నాలోనే కాదు, ప్రతి యుఁవనవతి హృదయం లోను రచింఁబడేవి ఇవే.

నాలుగు రోఁల్లోనే 'పెళ్లి' అన్నారు. నలుగు పెట్టిఁనాలు చేయిస్తూనే వున్నారు. ఎందరో నేను కొత్త పెళ్లికూతుర్నని కవ్వింతలు చేశారు. నాక్కాబోయే మొగుడి గురించీ, నన్ను గురించి మాటల్తో వేధించారు. ఝుడుపు పుట్టించే మాటలు కొన్ని.. సమర్థింపులు కొన్ని.


వాళ్ల మాటలలా వుంచి నాలో కలిగే భయం నాది. సినిమాల్లో హీరో క్యారక్టర్‌కో సపోర్ట్ క్యారక్టర్‌లా పెళ్లికూతురుకో తోడు పెళ్లికూతురు ఎందుకుంటుందో పీటల దాకా నడిచేప్పుడు, వాటి మీద కూర్చున్నప్పుడు అర్థమైంది. అంతా నా వాళ్లేనన్న ధైర్యం. తెలిసి కొంత.. తెలియక కొంత.. తెలుసుకుంటూ కొంత.. కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. మోటు మనిషి కాకపోతే ఆ బిందెలో ఉంగరం కోసం, నెత్తి మీద తలంబ్రాల దగ్గరా ఎంత ఒడుపు చూపించాడనీ.. ఆ మనిషితో కాపురం చేసేదెలా!

శోభనం రోజు రానే వచ్చింది. నాకు భయం అన్నాను. అయినా పంతం పట్టినట్టే ఆ గదిలోకి నన్ను నెట్టేసారు. ఆయనొచ్చి గడియ పెడుతున్నట్టు కొద్ది కొద్దిగా అర్థమవుతోంది. నా చేతిలో పాలగ్లాసు అతను అందుకోబోతున్నప్పుడు అమాంతం జరిగి గోడకానుకున్నాను.

''కంగారొద్దు- ఈరోజు మన మధ్యన ఏమీ జరగట్లేదనుకుందాం. నాకు పరుపు మీద పడుకునే అలవాటు లేదు. ఆ కిటికీ దగ్గరగా పక్క పరుచుకుంటాను. నువ్వు నీ ఇష్టం వచ్చిన చోట పడుకో''

నేనతని వంక చూడడంలేదు. ఆ తర్వాత ఆయన మాట విన్పించలేదు. నెమ్మదిగా తలెత్తాను. అతను చెప్పింది నిజమే. ఆ విండోకి దగ్గరగా బెడ్‌షీట్ పరుచుకుని కనిపించాడు. ఎంత అయోమయం? నా దృష్టి మల్లెల మంచం మీదికి మళ్లింది. రాజు, రాణి ఎప్పుడు తన మీద తనువు పరుస్తారా అని ఎదురుచూపులు చూసి తన ఆశలు నిర్వీర్యమై బోసిపోయిన పల్లకీలా వుందది.

ఇంకా భయం నాకు. అతనలా పడుకుండిపోవడం హాస్యం అనుకున్నాను. నన్నేడిపించడంలో ఒక భాగం అనుకున్నాను. కాళ్లు లాగేస్తున్నాయి. కాళ్ల కింద భూమి కదులుతున్నట్టు వుంది. ఎంతసేపని అలా నిలబడను? అతని ముఖం నా వైపు లేదని గ్రహించాక నా శరీరంలో ఒక విధంగా కర్ఫ్యూ సడలింపు లాంటిది. అప్పటి దాకా



పావులూరి శివాజీ

## ప్రత్యేకముద్ర

మోడలింగ్‌లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకుని యువతరాన్ని ఉర్రూతలూగించిన కత్రినాకైఫ్‌కి తెలుగు పరిశ్రమ స్వాగతం పలుకుతున్నట్టుంది. బాలీవుడ్ హీరోలు, దర్శకులు కూడా ఈమె ప్రవేశాన్ని వేయి కళ్లతో ఆహ్వానిస్తున్నారు. ప్రముఖ హీరో నాగార్జున సరసన కత్రినా నటిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్టు వినికిడి. ఇదిలా ఉండగా 'వర్షం' సినిమాతో మళ్లీ మంచి ఫాలోయింగ్‌ని సంపాదించుకున్న ప్రభాస్‌తో కలిసి మరో చిత్రంలో కత్రినా నటిస్తోంది. కైపెక్కించే అందాలతో తెలుగు ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేయడానికి కత్రినా సిద్ధంగా ఉంది. వెయిట్ అండ్ సీ అండ్ ఎంజాయ్.



గట్టిగా ఊపిరి పీల్చుకోటానికే భయపడ్డాను.

ఆయనలా నేలమీద పడుకుంటే నేను మాత్రం బెడ్ మీద ఎలా.. నేను ఇంకో బెడ్‌షీట్ పరుచుకున్నాను. ఆశ్చర్యం అన్పించిందేమిటంటే- పడుకున్న కాసేపటికే అతను నిద్రలోకి జారిపోవటం!

రెండో రోజు శోభనం.. మొదటి రోజంతగా కంగారు, భయం నాలో లేవు. కారణం ఆరోజు మొత్తంలో అతనికి అన్నం వడ్డించేటప్పుడు, ఇంకొన్ని సందర్భాల్లో మా మధ్య ఏర్పడిన మాటల కుదిరిక అదయ్యుంటే కావచ్చు. మాటల్నిబట్టి అతనిది సాధుస్వభావమే అని అర్థమయింది. ఇంకొంత సన్నిహితం అయితే ఇతని మీద ఆధిపత్యం కూడా చెయ్యొచ్చునన్న ధీమా కలిగింది. అదేమిటో- రాత్రి అయ్యే సమయానికి గంభీరం అవుతాడు. ఆరోజు నిన్నటిలానే చెరో బెడ్‌షీట్ వేసుకున్నాం.

ఒక్క మూడో రోజే కాదు, ఆ తర్వాత మా ఇంట్లోనూ అత్తారింట్లోనూ ఇలా రోజులు గడిచాయి.

మామధ్య అన్నీ సవ్యంగానే జరుగుతున్నాయన్నట్టు నేనంత పైకి ప్రవర్తించాలన్నా చేతకాలేదు. మా విషయం అందరూ అర్థం చేసుకున్నారు. మా అమ్మ, నాన్నల ముఖంలో ఏ మూలో దిగులు కూడా కనిపించింది. ఎంత ప్రయత్నించినా నా ముఖంలో భావాలు కనిపెడుతూనే వున్నారు.

కాలానుగుణంగా అన్నీ సర్దుకుంటాయనే అందరి ఆశ. వారి సంగతలా వుంచి మరి నా సంగతో? రాత్రుళ్లన్నీ ఎందుకలా వ్యర్థం చేస్తున్నాడో నాకూ అంతు పట్టడం లేదు. ఈ పెళ్లి అతనికిష్టం లేదు అనటానికి పెళ్లిచూపులు జరిగిన వెంటనే వాళ్లే పెళ్లికి తొందర పెట్టారు. లోపం ఎక్కడ జరిగింది?

అతను గతంలో లవ్ ఫెయిల్యూర్స్ లాంటివి ఎదుర్కొని ఏదో తల్లీ తండ్రీ బలవంతం మీద ఏదైతేనేం పెళ్లాడగొట్టుకోవడానికి అని నన్ను చేసుకున్నాడా? ఏమో. ఏదీ అంతు బట్టడం లేదు.

ఓరోజు ధైర్యం చేసి ''నేనంటే మీకు ఇష్టం లేదా'' అన్నాను.

ఊహూ.. బుద్ధ విగ్రహం.. మాట్లాడితేగా.. ఓ చూపు విసిరాడంతే.

ఈ వయసులో ఎదురుగా అందాల్ని పరిస్తే చలాకీగా ఆరగించాల్సిన మగవాడు ఇన్ని రాత్రుల్ని నిస్సారం చేస్తున్నాడంటే ఏమని ఊహించాలి.

నా జీవితం.. యవ్వనం హారతి కర్పూరంలా కరిగిపోవాల్సిందేనా? రాను రాను నన్ను పిచ్చి పిచ్చి ఆలోచనలు ముంచెత్తుతున్నాయి.

అతడి మీద అపారమైన గౌరవం నాకు. అతడ్ని అసమర్థుడని ఎంచలేను. వ్యక్తిత్వం మంచిది. ప్రతి చిన్న విషయంలోను తను చేసే పని ఇంకొకరికి ఇబ్బంది కలిగించకూడదు అనుకుంటాడు. ఎంతో సెన్సిటివ్ అయితే తప్ప అలా ఆలోచించడు. అందరినీ గురించి అలా ఆలోచించేవాడు మరి నా ఒక్క విషయంలోనే ఎందుకిలా చేస్తున్నాడు?

అమ్మ నాతో కలిసి అనేదాకా నాకూ ఆ ఆలోచన తట్టనేలేదు. ఆయన్ని ఓసారి స్పెషలిస్టు దగ్గరకి తీసుకెళదాం అని!

★ ★ ★

ఆరోజు అత్యంత ప్రయాసతో అతన్ని మాటల్లో దించి 'డాక్టర్' ప్రస్తావన తెచ్చాను. అంతే.. ఆయన ముఖంలో నెత్తురు చుక్కలేదు. టీవీ సీరియల్‌లో ఆడ విలన్‌ని చూసినట్టు నా వంక చూశాడు. సమస్య జటిలమవుతుందేమోనని ఇక ఆ ఊసు తేలేదు.

వృత్తిరీత్యా ఆయన వైజాగ్‌లో ఓ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగం చేస్తున్నాడు. మా ఇంట్లో ఊరు ప్రయాణానికి అన్నీ సిద్ధం చేశారు. నాన్న నాకోసం కొన్న కొత్త సామాన్లని డిసిఎమ్ మాట్లాడి ఎక్కించాడు. ఆయన ముందుగానే ఏర్పాటు చేసుంచిన ఇంటి అడ్రస్ డ్రైవర్ చేతికిచ్చి చేర్చమన్నారు. మా ఇద్దరికీ నాన్న ట్రావెల్స్‌లో టికెట్ బుక్ చేయించాడు.

నేను వెలుతున్నానన్న దిగులు నాన్న ముఖంలో వున్నా బయటికి కనపడనీయలేదు. అమ్మ చాటుకి తీసుకెళ్లి ఏడ్చింది. ఇది అందరి ఇళ్లల్లో వుండే బాధనే. కాకపోతే మా ఇద్దరి కాపురానికి సంబంధించిన అనుమానాలే మా ఇంట్లో వాళ్లకి అదనపు భారం.

అమ్మ గుమ్మం దాటుతున్నప్పుడు, బస్ ఎక్కించాక నాన్న వీడ్కోలు చెప్పారు.

ఆయన పక్కనే కూర్చుని విండోసీట్ నాకిచ్చాడు. ఆరోజే పౌర్ణమి.

బస్ లోంచి చూస్తోంటే కదిలిపోయే చెట్లు, పండు వెన్నెల, చల్లటిగాలి.. ప్రకృతి ఎంతో బావుంది. బాగుండనిదల్లా నేనే!

ఈ నిండైన జీవితంలో అటు చీకట్లే నిండుతాయో లేక పండు వెన్నెలే కురుస్తుందో తెలియక కొట్టుమిట్టాడుతున్న హృదయంతో సగం వాడిపోయాను. పెళ్లికి ముందు నేను ఊహించుకున్న 'ఆ'

తతంగం ఇప్పటికీ మా మధ్య చిదంబర రహ స్యం!

బస్ చాలా దూరం మోసుకెళుత ంది మమ్మల్ని.

ఇంతటి ప్రకృతి స్వచ్ఛతను, నిశ్శబ్దాన్నీ ేలు స్తున్న బస్సు శబ్దానికి మల్లే నా మెదడులో ఆ గోచ నల ఘోష.. ఆయన సర్దుకుని కూర్చోవటం తెలి సింది. పెళ్లిరోజు మినహా ఇంత దగ్గరగా కు ర్చో వటం కూడా ఇదే!

అయినా నాకేమీ అనిపించలేదు. నా య ్నం ఉరకలెత్తలేదు.

నా మెడ వారగా తట్టి చూస్తున్న ఆయన వేడి నిట్టూర్పులకి నాలోని జడత్వం చెదర దు. అసలు మనిషినే కానట్టు, నాలో కోరికలే ల ట్టు నేను జడం, ఆయన ఎడం- నా శరీరంలో ఏ తంత్రుల్నీ మీటితే ఇక ఈ నవ యవ్వన ర ాలు పలకాలి.. వాటిని కనిపెట్టి లయబద్ధం చే శక్తి ఆయనకి లేదా?

నేను అలా ఏవేవో ఊహించుకుంటు డగా ఒక్కసారిగా నాకు తెలీకుండానే నా శరీరంలో ంకం పనం.. ఏం జరిగింది?

ఆయన చేయి నా బుగ్గల మీదికి చేరిన స ంగతి అప్పుడు తెలిసింది.

''ఏయ్! ఇన్ని రోజులు నా గురించి ఏవే ుని ఊహించుకున్నావ్?'' పండు వెన్నెలే పట్టి పల ్రించింది.

నేను నమ్మలేదు. ఆయన ఆయనేనా!

ఒక్క క్షణం సందేహం!

''ఏంటలా చూస్తావ్! నిన్నే అడి ది'' అన్నాడు.

''ఊహూ'' అన్నాను తల పంకించి.

''చెప్పకున్నా తెలుసులే. దొంగవి కాకపో ే నా దగ్గర డ్యూటీ ప్రస్తావన తెస్తావా?''

అమాంతం నా ముఖాన్ని తన మీదికి ఆ క్కు న్నాడు. నా పెదవుల దగ్గర అతడి వెచ్చటి శ్వా అర క్షణం కొట్టుమిట్టాడింది. ఆ చర్యకి నేను ి ద్దు బారి పోయాను.

''ఇప్పుడు కాదు, కొత్త ఇంట్లోకి వెళుత న్నాం కదా! రేపు రాత్రికి తెలుస్తా నీ సంగతి'' అ ్నాడు యుద్ధానికి ఆయుధాలు రెడీ చేసుకోమన్నట్ట గా.

మగడు ఆ మాటన్నాక 'తొలి' తీపి ఎరు ని ఏ ఆడదయినా కన్ను మూయగలుగుతుందా? మా వెంట వచ్చే పండు వెన్నెలక్కూడా ఆ రాత్రి నిద్ర లేదు మరి!

★ ★ ★

డీసీఎమ్ షూకంటే ముందే వచ్చింది. బ ుట కొద్దిపాటి ఖాళీ స్థలం, డబుల్ రూమ్. ఇల్లు బానే నచ్చింది నాకు. సామాన్లన్నీ సర్దుకున్నాం. ఆ ుున బజారుకెళ్లి పాలు పొంగించటానికి, ఇతరత్రా సరు కులు తెచ్చాడు.

చేసే ప్రతి పనిలోనూ చిలిపితనం, చ ుకు దనం, కవ్వింపు ాటలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఆయన ో ఒక మన్మథుడు, శృంగార పురుషుడు కని ్నాడు. ఇంతకు ముందు ఏమై నట్టు? అత స్వ ి ాలో.

పెళ్లి ఊసెత్తిన ్పుడు మొదట్లో కలిగిన జంకు, భయమే గాలివా ి నన్ను ముసురెత్తాయి. రాజు, రాణి కోసం ఎ ురుమాసే పల్లకీ మళ్లీ సిద్ధమ యింది. సిగ్గుతో ుడుచుకుపోయాను.

తను ఒక్కో ాటలతో నా బిడియాన్ని పోగొ ట్టాడు. నన్ను ఎ ్తించి పల్లకీ మీదకి చేర్చాడు. మేం ఎక్కిన పల్ల మూలిగింది. నా వాలు జడ కింది మల్లెలు న ్నలిగే భారం అంతా తొలిగాక తనువులెత్తాయి. ిర్లు పీల్చుకున్నాయి.

చాలా నిశ్శబ్ద ర్వాత అతని ఉంగరాల జుట్టు లోనికి వేళ్లు జొ ్తూ అడిగాను-

''ఇంటి దగ్గ ఎందుకు నన్నంత నిర్లక్ష్యం చేశారు?'' అని

''అది నిర్ల క్ కాదు, నువ్వే చూశావుగా.. మనవి ఇరుకు ఇ . ముందు గదిలో నలుగురు, వెనక గదిలో నల ు.

సాధారణం ్క వాడు ఆవులిస్తేనే మనమూ ఆవులింతలు ి కునే ప్రాణులం అక్కడ ఆ జనాల మధ్య న ి ముకో ఇరుకుగాను, అసౌకర్యం గానూ అనిపించ ి.

అందుకే ప్రే వుండలేకపోయాను'' అని ''సో! మొత్తం ి స్టార్టింగ్ నన్ను క్షమించవూ'' అంటూనే తన నన్ను తన మీదికి హత్తుకు న్నాడు.

ఆయన గు ేనా. ఎన్నెన్నో ఊహించాను. జీవితం చీకటి ి ంది అని భ్రమ పడ్డాను.

అంతా నా తప్పే! మనసుకు అంత తొందరెం దుకనీ?

వీణతంత్రులు తెగిపోతున్న బాధ కాదది.. ఒక తీయని స్వప్నం.. ఒకానొక మధురమైన అను భూతి.

ఆ తర్వాత కొంత కాలానికి.. నేను తల్లినవ్వబో తున్న సంగతి తెలుసుకున్న అమ్మానాన్నల ముఖాల్లో ఆనందం.. ఇంతా అంతా కాదు మరి!

☆

## సంతోషం

**'నేనేం సాధించినా సంతోషంగానే ఉంటాను. కొంచెం సంతోషం, ఎక్కువ సంతోషం అంటూ ఏమీ ఉండదు. 'కల్ హో నాహో' చిత్రం బాగా విజయవంతం అయింది. అయితే నేను పడ్డ శ్రమకి మంచి ఫలితం దక్కిందని ఊరుకున్నాను. కథ చుట్టూ తిరిగే మంచి సినిమా అది. మంచి నటులతో కలిసి చేసిన ఆ సినిమా విజయం నాకు ఆనందాన్నిచ్చిన మాట వాస్తవమే. అయితే కొత్త డైరెక్టర్‌తో కలిసి నటించడం, ఆ సినిమా హిట్ కావడం వల్ల మరింత పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. టాలెంట్ ఉన్న ప్పుడు ఏ డైరెక్టర్ అయినా, ఏ నటుడైనా విజయం సాధించడం ఖాయం' అంటు న్నాడు షారూక్‌ఖాన్.**

